లలితా త్రిపుర సుందరీదేవీగా..

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను నాగర్‌కర్నూల్ జిల్లాలో వైభవంగా నిర్వహిస్తున్నారు. నవరాత్రుల్లో భాగంగా నాలుగోరోజు ఆదివారం అమ్మవారిని లలితా త్రిపురా సుందరీదేవీగా అలంకరించారు. నిర్వాహకులు, భక్తులు అమ్మవారి ఆలయాలు, మండపాలకు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మండపాల వద్ద బతుకమ్మ సంబురాలు జరుపుకొన్నారు. మహిళలు, యువతులు కోలాటం వేసి ఆడిపాడారు.

– నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 6

నాగర్‌కర్నూల్ రాఘవేంద్ర కాలనీ భజరంగ్‌దళ్ యూత్ ఆధ్వర్యంలో

అమ్రాబాద్‌లో లలితా త్రిపురసుందరీ దేవీకి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మార్చాలలో లలితా త్రిపుర సుందరీ అలంకారంలో అమ్మవారు

ఉప్పునుంతలలో లలితా త్రిపుర సుందరీ దేవీగా అమ్మవారు

లింగాలలో లలితా త్రిపుర సుందరీదేవీగా దుర్గామాత అమ్మవారు

కల్వకుర్తి కన్యకాపరమేశ్వరి ఆలయంలో రాజరాజేశ్వరిగా..

నాగర్‌కర్నూల్‌లో హౌజింగ్‌బోర్డులోని అయోధ్యయూత్ ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న భక్తులు

నేడు మంత్రులు పొంగులేటి, కొండా పర్యటన

- కలెక్టర్ బదావత్ సంతోష్

నాగర్‌కర్నూల్/కల్వకుర్తి/ వెల్దండ/అచ్చంపేట టౌన్, అక్టోబర్ 6 : రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి రానున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2గంటలకు హైదరా బాద్ నుంచి బయలుదేరి 3గంటలకు రంగా రెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్ మండల కేంద్రానికి చేరుకుం టారని, అక్కడి నుంచి 3:30 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలకేంద్రంలో సాంఘిక సంక్షేమశాఖ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనులను ప్రారంభిస్తారన్నారు. 4గంటలకు నుంచి 5:30వరకు కల్వకుర్తి పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీతోపాటు కల్వకుర్తి పట్టణంలోని సీసీ రోడ్లు, మున్సిపల్ అభివృద్ధి పనులు, జూనియర్ కళాశాల, కేజీబీవీని ఇంటర్‌స్థాయికి పెంపు, అదనపు తరగతి గదుల శంకుస్థాపన పనులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి పాల్గొంటారని తెలిపారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి కల్వకుర్తి మండలంలోని గుండూరు చేరుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ప్రారంభిస్తారని, సాయంత్రం 6 గంటలకు తిరిగి హైదరాబాద్ వెళతారన్నారు.

అచ్చంపేటలో మంత్రి కొండా సురేఖ పర్యటన..

రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో నియోజకవర్గంలో పర్యటిస్తున్నట్లు కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. ఉమామహేశ్వరం క్షేత్రానికి 12:50 గంటలకు చేరుకొని పూజలు చేస్తారన్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన అచ్చంపేటకు చేరుకొని పట్టణంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి పాల్గొని సాయంత్రం మెదక్ జిల్లా పర్యటనకు వెళ్తారని వెల్లడించారు.

కాన్షీరాం వర్ధంతిని జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు రాంచందర్

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 6 : బీఎస్పీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాన్యవర్ కాన్షీరాం వర్ధంతిని విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు రాంచందర్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బహుజన సమాజ్‌పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాన్షీరాం 19వ వర్ధంతి సందర్భంగా ఈనెల 9వతేదీన స్థానిక సింగిల్‌విండో కార్యాలయంలో సింపోజియం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. బహుజన రాజకీయాలకు భారతదేశంలో కాన్షీరాం దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. అలాంటి మహనీయుడి వర్ధంతిని ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగన్న, మాజీ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, అసెంబ్లీ ఇన్‌చార్జి కొత్తపల్లి కుమార్, కార్యదర్శి కల్యాణ్, రాంచందర్, తిమ్మాజిపేట, తెలకపల్లి, మండలాల అధ్యక్షులు రాజు, నాగులు, నాగేశ్, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

మాట్లాడుతున్న ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్‌అలీ

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 6 : తెలంగాణలోని జర్నలిస్టుల సంక్షేమానికి సంఘం కృషి చేస్తుందని టీయుడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ అన్నారు. ఆదివారం ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణలో జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇండ్లస్థలాలకు క్యాబినెట్ ఆమోదంతో జీవోజారీ చేసి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సిద్ధించాక జర్నలిస్టులకు ఉద్యోగులతో పాటు ఈజీఎస్ హెల్త్‌కార్డులను అందజేసి కార్పొరేట్ దవాఖానలో వైద్యం చేయించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం 22వేల జర్నలిస్టులకు అక్రిడేషన్లు కేసీఆర్ ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం రెన్యువల్‌తో సరిపెడుతుందన్నారు. మండలస్థాయి జర్నలిస్టులకు కూడా ఇండ్లస్థలాలు, ఇండ్ల విషయంలో, హెల్త్‌కార్డుల జారీలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదని దీపావళి లోగా విధి విధానాలు ప్రకటించి కలెక్టర్లకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి రాములునాయక్, జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్ణయ్య, రాష్ట్ర కోశాధికారి శివశంకర్, రాష్ట్రనాయకులు శ్యాం, గోపి, నారాయణరెడ్డి, వెంకట్‌రెడ్డి, స్థానిక నాయకులు శ్రీధర్, సాయిబాబు, నారాయణరావు, లక్ష్మిపతి, శ్రీనివాసరావు, రాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీ అడ్మిషన్లకు గడువు పొడిగింపు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 6 : 2024-25 విద్యా సంవత్సరానికి గాను అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం పరిధిలో అడ్మిషన్లకు మరోసారి గడువు పొడిగించినట్లు నెల్లికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మెండే అంజయ్య ఆదివారం ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. ఇంటర్ లేదా ఏదైనా రెండేండ్ల డిప్లామా కోర్స్ పూర్తి చేసిన వారు డిగ్రీ దరఖాస్తుకు అర్హులని తెలిపారు. మరింత సమాచారం కోసం ఫోన్ : 7382929779 నెంబర్‌ను లేదా కళాశాలలో సంప్రదించాలన్నారు. 2వ, 3వ సంవత్సరం విద్యార్థులు అక్టోబర్ 15 వరకు అడ్మిషన్ ఫీజు చెల్లించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.

NT-331783-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

వాసవీమాతకు జడ్జి ప్రత్యేక పూజలు

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 6 : జిల్లా కేంద్రంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆదివారం వాసవీమాతకు జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సబిత మహీధర్, జూనియర్ సివిల్ జడ్జి మౌనిక విక్రమ్ దంపతులు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. జడ్జీల దంపతులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రధాన పూజారి పాండురంగశర్మ పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. 54వ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నపూర్ణాదేవీగా వాసవీమాత దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జడ్జీల దంపతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బిల్లకంటి హరిబాబు, లయన్ రాధాకృష్ణ, గంధం ప్రసాద్, బాదం పరమేష్, కిశోర్, ఆకుతోట రాణి మధుమోహన్, మాదంశెట్టి సునీత బాలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా వుండగా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కన్యకాపరమేశ్వరీ ఆలయంలో చిన్నారులచే నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేస్తున్నాయి. కార్యక్రమంలో నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాతకు పూజలు చేస్తున్న జడ్జీల దంపతులు

సబ్‌స్టేషన్‌లో చోరీ

- రూ.లక్ష విలువచేసే కాపర్‌రాడ్స్ ఎత్తుకెళ్లిన వైనం

తిమ్మాజిపేట, అక్టోబర్ 6 : మండలంలోని మరికల్ సబ్‌స్టేషన్‌లో దాదాపు రూ.లక్ష విలువ చేసే సామగ్రి ఎత్తుకెళ్లినట్లు ఎస్సై నరేందర్ రెడ్డితెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మరికల్ గ్రామ సమీపంలో 133/220 కేవీ సబ్‌స్టేషన్‌లో ఈ నెల 4వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు ఐసోలేటర్ కాపర్ రాడ్స్ ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. వెల్టూర్ ఫీడర్‌కు సంబంధించి నాలుగు రాడ్స్ గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారని, వీటి విలువ రూ.లక్ష వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఏఈ లిల్లీరోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

మోసం చేసిన వ్యక్తులపై కేసు నమోదు

తిమ్మాజిపేట, అక్టోబర్ 6 : భూమి అమ్ముతామని డబ్బులు తీసుకొని భూమి అమ్మకుండా, డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు. ఆయన కథనంప్రకారం హైదరాబాద్‌కు చెందిన అజయ్‌గౌడ్ బానాజీపల్లిలోని 1.28 గుంటల భూమి కోసేందురు రూ.35 లక్షలు ఒప్పందం చేసుకొని, 2022 సంవత్సరంలో రూ.5లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చారని, అయితే సదరు భూమి వేరే వ్యక్తి పేరుపై ఉందని తేలినట్లు ఎస్సై తెలిపారు. డబ్బులు తీసుకున్న వ్యక్తి డబ్బులు ఇవ్వకుండా భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా దాటవేస్తున్నారని, అతనికి మరో ఇద్దరు మధ్యవర్తిగా ఉన్నారని పేర్కొన్నారు. దీనిపై బాధితుడు అజయ్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మండలానికి చెందిన ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

కేఎల్ఐ కాల్వలోపడి యువకుడు మృతి

మేఘల్ (ఫైల్)

బిజినేపల్లి, అక్టోబర్ 6 : ప్రమాదవశాత్తు కేఎల్ఐ కాల్వలోపడి యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని సల్కర్‌పేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన మేఘల్ (26) గ్రామ సమీపంలోని తండా వద్ద కేఎల్ఐకాల్వలో ప్రమాదవశాత్తు జారిపడ్డాడు. చుట్టుపక్కల వారు గమనించి బయటకు తీసేలోపే మృతి చెందినట్లు తెలిపారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి

- డీఎస్పీ శ్రీనువాస్‌యాదవ్

కోడేరు, అక్టోబర్ 6 : సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్‌లో చేసే మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని నాగర్‌కర్నూల్ డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. మండలంలోని ఎత్తం గ్రామంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆన్‌లైన్‌లో సైబర్ నేరగాళ్లు అనేక మోసాలకు పాల్పడుతున్నారన్నారు. టెలిఫోన్‌లో బ్యాంకు అధికారులమని చెప్పి వ్యక్తి వివరాలు అడుగుతున్నారని వాటిని నిజంగా బ్యాంకు అధికారులే అనుకొని వివరాలు చెబితే మోసపోతారని వస్తుందన్నారు. ప్రతిఒక్కరూ ఎవరు వ్యక్తి గత సమాచారం అడిగినా ఇవ్వొద్దన్నారు. రైతులు తమసొంత బ్యాంకుఖాతాల వివరాలు చెబితే అకౌంట్లో ఉన్న డబ్బులను కొట్టేస్తున్నారన్నారు. వారిపట్ల చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. అదేవిధంగా యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని సూచించారు. ఎత్తం గ్రామంలో కొందరు కొత్తగా బ్యాంకు ఖాతాలు తీస్తున్నారని పోలీసుల దృష్టికి వచ్చిందని అలాంటి వాటిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ మహేశ్, ఎస్సై గోకారి, మాజీసర్పంచ్ వరలక్ష్మి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాస్‌యాదవ్

బతుకమ్మ ఆడపడుచుల పండుగ

చెన్నారంలో బహుజన బతుకమ్మ వేడుకలో పాల్గొన్న విమలక్క

బల్మూరు, అక్టోబర్ 6 : తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగ ఆడపడుచుల పండుగ అన్ని విప్లవ ఉద్యమకారులు విమలక్క అన్నారు. శనివారం రాత్రి చెన్నారంలో బహుజన బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలతో కలిసి బతుకమ్మ అడిపాడారు. తెలంగాణ సాంస్కృతిక పండుగలో ప్రతి మహిళ పాలుపంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు కాశన్నయాదవ్, గ్రామస్థులు, పరమేశ్వర్ గౌడ్, మల్లయ్య, మల్లేశ్, చిన్న కాశన్న, ఆంజనేయులు, నారాయణరెడ్డి, రమేశ్, శివరాం, వెంకటయ్య నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పట్టు బడిన రేషన్ బియ్యం

బిజినేపల్లి, అక్టోబర్ 6 : మండలంలోని వెల్గొండ గేటు సమీపంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై నాగశేఖర్ రెడ్డి తెలిపారు. పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు వెల్గొండ గేటు సమీపంలో ఆటోలో 17 సంచుల్లో అక్రమంగా తరలిస్తున్న 7 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. భాస్కర్, రషీద్ అనే వ్యక్తులు రేషన్ బియ్యాన్ని గ్రామాల్లో కొనుగోలు చేసి తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు పేర్కొన్నారు. వీరిపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై వెల్లడించారు.

క్రీడాకారులకు టీషర్ట్‌లు పంపిణీ

టీషర్టులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సురేశ్

కల్వకుర్తి, అక్టోబర్ 6 : మండలంలోని తర్నికల్ గ్రామంలో నిర్వహిస్తున్న తర్నికల్ ప్రీమియర్ లీగ్ క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆదివారం బీఆర్ఎస్ నాయకుడు సురేశ్‌గౌడ్ టీషర్టులు పంపిణీ చేశారు. క్రీడాకారులు చక్కని ప్రతిభ కనబర్చాలని ఆయన పిలుపునిచ్చాడు. క్రీడలతో మానసికంగా ధారుఢ్యంగా ఉంటారన్నారు. విద్యార్థులకు చదువెంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దేవయ్య, మాణిక్యరావు, రమేశ్, రవి, కృష్ణ, మహేశ్, సురేశ్, శ్రీశైలం, శివ ఇతర క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

హరేకృష్ణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రసాదవితరణ

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 5 : పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన ఎదురుగా ఆదివారం హరేకృష్ణ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రసాదవితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దాత చంద్రకుమార్, నిర్వాహకులు మహేశ్వర దాస్ ప్రభు, రాజశేఖర్, చందు, లక్ష్మణ్, బాలరాజు, గోవింద్, నిరంజన్, పరమేశ్వర్ పాల్గొన్నారు.

ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేస్తాం

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 6 : నియోజకవర్గంలోని ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయడంతోపాటు మహిళలకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో నియోజకవర్గంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తామని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో ఐమాస్ట్ లైట్లను ఆదివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ మోతీకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. పలువురు మహిళలు మంచినీటి సమస్య ఇంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని, వారి నుంచి వినతులను స్వీకరించి ముఖ్యమంత్రి, మంత్రి, అధికారుల సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కా రాజ్‌కుమార్‌రెడ్డి, మోతీకుమార్, రాధాకృష్ణ, హబీబ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

విషసర్పాలపై అవగాహన

మన్ననూర్ పాములపై అవగాహన కల్పిస్తున్న అటవీశాఖాధికారులు

అమ్రాబాద్, అక్టోబర్ 6 : వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఎఫ్‌డీవో అధ్యక్షతన మండలంలోని మన్ననూర్ ఎంజేఆర్ గేటు సమీపంలో ఆదివారం విషసర్పాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ సంరక్షణలో పాములు కీలకపాత్ర వహిస్తాయని, ఎన్ని రకాలు ఉంటాయి వాటి యొక్క ప్రాముఖ్యతను స్నేక్ క్యాచర్స్ అధికారులు వివరించారు. ప్రకృతిలో జీవించే ప్రతిఒక్క జీవి పర్యావరణ రక్షణలో తనవంతు బాధ్యత నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. జీవవైవిధ్యం సక్రమంగా ఉండేలా మానవాళి కృషి చేయాలని, పర్యావరణ, వన్యప్రాణి రక్షణలో మనమందరం భాగస్వాములమై ఉండాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మన్ననూర్ రేంజర్ దేవర అటవీసిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అడవుల అభివృద్ధికి కృషి చేయాలి

మొక్కలు నాటుతున్న నిర్వాహకులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 6 : అడవుల అభివృద్ధికి అందరూ కృషి చేయాలని నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ సభ్యులు రాంప్రసాద్, పవన్ కుమార్ తెలిపారు. ఆదివారం మండలంలోని బొమ్మనపల్లి, రంగాపూర్ శివారులో 11వేల మొక్కలను నాటారు. జాతీయ వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణారెడ్డి, అధ్యక్షుడు జెట్టి రమేశ్, నాయుకులు నాగరాజు, శ్రీనివాస్, విజయకుమార్, గణేష్, బాలాజీ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సరుకులు పంపిణీ

వెల్దండ, అక్టోబర్ 6 : మండలంలోని కొట్ర గ్రామం లో ఎండీ సుధాఅనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో కొట్ర గ్రామ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రవీందర్‌రావు బాధిత కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. 25కేజీల బియ్యం,9 రకాల నిత్యావసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సేవా సమితి నాయకులు వీరేందర్, దస్తగిరి, రవి తదితరులు ఉన్నారు.

ధర్మసమాజ్ పార్టీ మండలాధ్యక్షుడిగా చంద్రశేఖర్

చారకొండ, అక్టోబర్ 6 : ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ) మండల కార్యవర్గాన్ని మండల కేంద్రంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాయి, ఎంజేఎస్ సెంట్రల్ కమిటీ సభ్యులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చారకొండ చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్, కార్యదర్శిగా మల్లేశ్, కోశాధికారిగా నాగార్జున, కమిటీ సభ్యులుగా కొండల్, ఉదయ్, గణేశ్, మహేశ్, అయోధ్య, మొగులయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సురేశ్, విజయ్ పాల్గొన్నారు.

అపూర్వ కలయిక.. ఆనంద భాష్పాలు

పెంట్లవెల్లిలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పెంట్లవెల్లి, అక్టోబర్ 6 : దోస్త్ మేర దోస్త్ అంటూ.. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందభాష్పాలతో 1997-98 పదో తరగతికి చెందిన ఆనాటి విద్యార్థుల అపూర్వకలయిక ఆపురూపంగా మారింది. ఆదివారం పెంట్లవెల్లి జిల్లా పరిషత్ బాలుర పాఠశాల 1997 సంవత్సరం బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 26 ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సత్కరించారు. పూర్వపు విద్యార్థులు విజయ్, గోవురాజు, శేషేంద్రప్రసాద్, రమణ, సురేశ్, బాలకృష్ణ, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, శ్రీహరి, వెంకటస్వామి, రామస్వామి, రాములు, వెంకటేశ్వర్లు, వెంకట్రామిరెడ్డి, కాంతారెడ్డి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, అక్టోబర్ 6 : మండల కేంద్రంలోని ఆకృతి గార్డెన్‌లో 1995-96 పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు సమ్మేళనం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆప్యాయంగా పలకరించుకొని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకట్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జంగారెడ్డి, సుధాకర్ రెడ్డి విద్యార్థులు డీసీపీ శ్రీనివాస్, లింగం, వీరారెడ్డి, నర్సింహ, రామకృష్ణ, మల్లేశ్, చంద్రశేఖర్ రెడ్డి, లాల్‌సింగ్, లక్ష్మణ్ ఉన్నారు.

తూడుకుర్తిలో..

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 6 : మండలంలోని తూడుకుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2000-21 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను నెమరేసుకున్నారు.

వెల్దండలో 1995-96 పూర్వపు విద్యార్థులు

తూడుకుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో..